BAMBINO AGRO INDUSTRIES LIMITED

14th February, 2022

To,
BSE Limited
Phiroze Jeejeebhoy Towers,
Dalal Street, Fort,
Mumbai – 400001

Scrip Code: 519295

Dear Sir/Madam,

Sub: Newspaper Publication of Un-audited Financial Results for the Quarter & Nine Months ended 31st December, 2021

Further to our letter dated 12th February 2022 regarding approval of Un-audited Financial Results of the Company for the quarter & nine months ended 31st December 2021, please find enclosed newspaper advertisements, published in compliance with Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 in Nava Telangana (Telugu) on 13th February 2022 and in Business Standard (English) on 14th February 2022.

This is for your information and updation.

Yours Faithfully,
For Bambino Agro Industries Limited

BAMBINO AGRO INDUSTRIES LTD. 2F, Surya Towers, S.P. Road, Sec'bad-3.

Ritu Tiwary
Company Secretary
Encl.: a/a

Regd. Office: 4E, Surya Towers, Sardar Patel Road, Secunderabad - 500 003, Telangana, India. Ph: +91-40-44363322
E-mail: ho.hr@bambinoagro.com CIN: L15440TG1983PLC004363 www.bambinoagro.com

Raka

25వరకు ఆర్టీసీ కార్మికుల సంతకాల సేకరణ

జేఏసీ కార్యక్రమాల్లో మార్పులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్‌ఆర్టీసీ జేఏసీ భవిష్యత్ ఆందోళనా కార్యక్రమాల్లో స్వల్ప మార్పులు చేస్తూ శుక్రవారం జరిగిన సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్టు చైర్మెన్ కే రాజిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వైస్‌చైర్మెన్ కే హన్మంతు ముదిరాజ్, కన్వీనర్లు వీఎస్ రావు, పి కమాల్‌రెడ్డి, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, జీ అబ్రహం పాల్గొన్నట్టు వివరించారు. సమావేశ నిర్ణయాలు ఇవీ...

- మేడారం జాతర సందర్భంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 25 వరకు పొడిగించాలని నిర్ణయించారు.
- ఫిబ్రవరి 15న ఇందిరాపార్కు వద్ద జరగాల్సిన నిరాహారదీక్షను ఫిబ్రవరి 26కు వాయిదా వేశారు.
- సంతకాల సేకరణ చేసిన లిస్టను మూడు సెట్లు జిరాక్స్ తీసుకోవాలి. ఒరిజినల్ సెట్‌ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు రిజిస్టర్ పోస్ట్ చేయాలనీ, దానిపై జేఏసీలోని ఒక నాయకుని ఇంటి అడ్రెస్‌ను ఎక్నాలెడ్జ్‌మెంట్ కార్డ్ పైన వ్రాసి పంపి, తిరిగి మీకు వచ్చిన ఆ కార్డును వాట్సప్ ద్వారా జేఏసీనాయకత్వానికి పంపాలనినిర్ణయించారు.
- ఫిబ్రవరి 26న ఇందిరాపార్కు వద్ద జరిగే రిలే నిరాహారదీక్షకు వచ్చేటప్పుడు సంతకాలు చేసిన రెండు జిరాక్స్ సెట్లను తీసుకుని రావాలని క్షేత్రస్థాయి నాయకత్వానికి సూచించారు.
- ఫిబ్రవరి 15న కమీషనర్ ఆఫ్ కో-ఆపరేటివ్ మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ గారికి టీఎస్‌ఆర్టీసీ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) లో ఎన్నికలు నిర్వహించాలని వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించారు.
- ఫిబ్రవరి 21న ఆర్టీసీ పరిరక్షణ, కార్మిక సమస్యల పరిష్కారం కోసం ట్రేడ్ యూనియన్ నాయకులు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు.
- అన్ని డిపోల్లో సంతకాలు చేసిన లిస్టుల సెట్‌ను మార్చి 7వ తేదీన రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో లేబర్ కమీషనర్‌కు ఇవ్వాలని నిర్ణయించారు.
- అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆర్టీసీపై బ్రీఫ్ నోట్ తయారు చేసి ఇస్తారు.

రాహుల్‌బజాజ్ మరణం పట్ల సీఎం కేసీఆర్ సంతాపం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రముఖ జాతీయ వ్యాపార వాణిజ్యవేత్త, రాజ్యసభ మాజీ సభ్యులు, పద్మభూషణ్ రాహుల్ బజాజ్ మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆటోమొబైల్ రంగ అభివృద్ధికి, దేశ వ్యాపార వాణిజ్య రంగానికి రాహుల్ బజాజ్ చేసిన కృషి గొప్పదని కొనియాడారు. బజాజ్ స్కూటర్ వంటి ఉత్పత్తులు దేశ ప్రజా జీవనంలో భాగస్వామ్యం అయ్యాయనీ, "హమారా బజాజ్" అనేది వ్యాపార వాణిజ్య వినాదమే అయినప్పటికీ, అది భారత జాతిని, ఉత్పత్తి రంగంలో స్వీయ అస్తిత్వ విధానం" దిశగా చైతన్య పరిచిందని ప్రసంశించారు.

నేడు రాష్ట్రానికి రాష్ట్రపతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ఆదివారం రాష్ట్రానికి వస్తున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చి నేరుగా ముచ్చింతల్‌లోని రామానుజుల విగ్రహాన్ని సందర్శిస్తారు. సాయంత్రం ఐదు గంటలకు తిరిగి వెళ్తారు.

హెచ్ఐవీతో చిన్నారుల జననాలు

దశాబ్దాలైనా పూర్తిగా ఆగని వైనం

- పడకేసిన ప్రచార కార్యక్రమాలు
- తల్లులకు అవగాహన కల్పించని సొసైటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చికిత్స కన్నా నివారణ ప్రధానమైనదనేది నానుడి. రోగం వచ్చాక చికిత్స కోసం పరుగులు తీసేకన్నా ముందే రోగం రాకుండా చూసుకోవాలని డాక్టర్లు సూచిస్తుంటారు. నివారించదగ్గ జబ్బుల నివారణకు ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు ఎక్కువగా ప్రచార కార్యక్రమాలపై ఆధారపడుతుంటాం. పల్స్ పోలియో మొదలు అనేక రోగాల నుంచి రాష్ట్రాన్ని కాపాడింది ముమ్మరంగా సాగిన ఇలాంటి అవగాహనా కార్యక్రమాలే. అదే క్రమంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు దశాబ్దాల క్రితమే ప్రయత్నాలు మొదలయ్యాయి. అందులో భాగంగా ఆధునిక పరిశోధనల ఫలితాల పుణ్యమానీ ప్రసవించి హెచ్ఐవీ ఉన్న తల్లి నుంచి బిడ్డకు ఆ వ్యాధి రాకుండా ముందుగానే గుర్తించే అవకాశం లభించింది. దాన్ని సద్వినియోగం చేసుకునే క్రమంలో 2000 సంవత్సరంలో పైలెట్ ప్రాజెక్టుగా మొదలై 22 ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ కొంత మంది తల్లులకు హెచ్ఐవీతో పిల్లలు జన్మిస్తున్నారంటే నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో దాదాపు 3,540 మంది చిన్నారులు హెచ్ఐవీతో బాధపడుతున్నారు.

రోగుల పట్ల సమాజంలో నెలకొన్న వివక్ష కూడా ఇందుకు కారణంగా తెలుస్తున్నది. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ద్వారా రోగులకు యాంటీ రిట్రో వైరల్ ద్వారా మందులతో సహాయం చేస్తూ వారి జీవితకాలాన్ని పొడిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో దాదాపు 83 వేల మంది రోగులు ఈ సెంటర్ల వద్ద తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో కొంత మంది మందులను ఆపేసినప్పటికీ గుర్తించలేని పరిస్థితి నెలకొన్నది. సేవలందుకునేందుకు కొంత మంది ఇచ్చిన చిరునామా, ఫోన్ నెంబర్ సరిగా లేకపోవడంతో అలాంటి వారు ఎక్కడికెళ్లారో కూడా తెలియని పరిస్థితి. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌లో పేరు నమోదు చేసుకునేందుకు ఆధార్ తప్పనిసరి చేసిన ఎయిడ్స్ రోగుల పట్ల గోప్యత కాపాడటం కోసం మినహాయింపునిచ్చింది. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలు కూడా స్పష్టంగా ఉన్నాయి. అయితే ఇదే గోప్యత కొంత మంది క్రమం తప్పకుండా మందులు వేసుకోకున్నా వారిని ట్రేస్ చేయడానికి వీలు లేకుండా చేస్తున్నది. దీనికి సజీవ ఉదాహరణ ఒకటి హైదరాబాద్‌లోని ఒక ఆస్పత్రిలో బయటపడింది. అప్పటికే వేరే చోట ఏఆర్‌టీ చికిత్స తీసుకుంటున్న మహిళ అక్కడ్నుంచి మాయమై వేరే వ్యక్తిని వివాహం చేసుకుంది. గర్భం దాల్చింది. ఆ సమయంలో చేసిన టెస్టులతో ఆమె హెచ్ఐవీ ఉన్నట్టుగా గుర్తించారు. దీంతో అక్కడి సిబ్బంది పుట్టబోయే బిడ్డకు ఆ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు సమాచారం.

ప్రచారమేది?

గతంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ గురించి విస్తృతంగా ప్రచారం జరిగేది. టీవీలు, థియేటర్లతో పాటు వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించేది. గత కొంత కాలంగా ఇలాంటి ప్రచారం నామమాత్రంగా మారింది. దీంతో ఇప్పటికీ కొత్త కేసులు వెలుగు చూస్తునే ఉన్నాయి. ముఖ్యంగా నిరక్షరాస్యులు ఎక్కువగా బలవుతున్నట్టు తెలుస్తున్నది. నియంత్రణ మండలి తిరిగి కార్యక్రమాలను ఉధృతం చేయాలని పలువురు కోరుతున్నారు.

ఎల్ఐసీని అమ్మేయకండి : వెబినార్‌లో వక్తలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

లాభాల్లో ఉన్న జీవితబీమా సంస్థ (ఎల్ఐసీ)ని షేర్ మార్కెట్లో పెట్టి అమ్మేసే ప్రక్రియను తక్షణం నిలుపుదల చేయాలని పలువురు వక్తలు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లు సంయుక్తంగా శనివారం వెబినార్ నిర్వహించాయి. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు అమానుల్లాఖాన్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఎల్ఐసీని అమ్మేయడం పూర్తిగా ప్రజావ్యతిరేక చర్య అని అన్నారు. భారత జాతీయోద్యమ లక్ష్యాలను పూర్తి చేయడం కోసం ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని జాతీయం చేసినప్పటి నుంచీ అనేక వెనుకబడిన ప్రాంతాలలో విస్తరించి, ప్రజలకు బీమా సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఎల్ఐసీదేనని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థకు మౌలిక సదుపాయాల కల్పనకై కావలసినన్ని నిధులు సమకూరుస్తున్నదని వివరించారు. ఎల్ఐసీలో ప్రభుత్వ పెట్టుబడి 1956లో కేవలం రూ.ఐదు కోట్లు మాత్రమేననీ, ఇప్పుడా సంస్థ రూ.5 లక్షల కోట్లకు పైబడి విలువను పెంచుకున్నదని తెలిపారు. కో-ఆపరేటివ్ వెంచర్‌గా ఎదిగిన సంస్థను ప్రభుత్వ రంగంలో కొనసాగించడమే శ్రేయస్కరమన్నారు. వెబినార్‌కు అథీష్ రెడ్డి, శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. రఘు, తిరుపతయ్య సంధానకర్తలుగా వ్యవహరించారు. గిరిధర్ వందన సమర్పణ చేశారు.

వివక్షలేని సమాజ నిర్మాణం యువతరంతోనే సాధ్యం

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వివక్షలేని సమాజ నిర్మాణంలో యువతరం భాగాస్వామ్యం కావాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. శనివారంనాడాయన ముచ్చింతల్‌లోని రామానుజుల సమతామూర్తి విగ్రహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులమతాలకంటే గుణమే మిన్న అనీ, దాన్నే రామానుజులు ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఇదే తరహా సమానత్వం కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇదే కేంద్రంలో ఆధ్యాత్మికతతో పాటు తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలు, భాషాభివృద్ధికి ఉపయోగపడే కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన చినజీయర్‌కు సూచించారు. శనివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అశ్వినీ చౌబే, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సినీ నటులు చిరంజీవి తదితరులు రామానుజుల విగ్రహాన్ని సందర్శించారు.

పెరుగుతున్న రైల్వే ప్రయాణీకులు

సరకు రవాణాలోనూ టాప్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వేలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 మిలియన్ టన్నుల సరుకు రవాణా, పది కోట్ల మంది ప్రయాణీలతో అగ్రగామిగా ఉన్నదని ఆ సంస్థ జనరల్ మేనేజర్ సంజీవ్ కిశోర్ తెలిపారు. కోవిడ్ విపత్కర పరిస్థితులు తర్వాత క్రమేణా సాధారణ పరిస్థితులు నెలకొంటున్న తరుణంలో ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్టు తెలిపారు. బొగ్గు, సిమెంట్, స్టీల్, కంటైనర్లు, ఆహారధాన్యాలు, ఎరువులు, ఇతర సరుకుల రవాణాను చేపట్టామన్నారు. జోన్ పరిధిలో అన్ని రిజర్వుడు సెగ్మెంట్లలో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించామనీ, డిమాండ్‌ను బట్టి ప్యాసింజర్ రైళ్లను నడుపుతున్నామని చెప్పారు.

14న చొప్పదండి ఘటనపై రౌండ్‌టేబుల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో చేనేత కార్మికుడు బైరి శంకరయ్య కుటుంబం సామూహిక ఆత్మహత్య ఘటనపై ఈనెల 14న సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు జాతీయ చేనేతల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మెన్ దాసు సురేష్ తెలిపారు.